


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



శనివారం 27-12-2025 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :203 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## హరీశ్‌రావు, కేటీఆర్ లను బిగ్‌బాస్‌లోకి తీసుకోండి

### కాంగ్రెస్ నేత వినూత్న లేఖ




## హైదరాబాద్ ప్రజలకు పాదాభివందనం : కేటీఆర్




## 'ఇండిగో' బాధిత ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

### రూ.10 వేల వోచర్ల పంపిణీ ప్రారంభం




## వివాహితకు లైంగిక వేధింపులు..

### ఆ కాంగ్రెస్ నేతకు పబ్లిక్‌గా దేహశుద్ధి




## ఆంధ్రాకు వ్యతిరేకంగా సీఎం ఎప్పుడూ మాట్లాడలేదు:

### కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ హెచ్చరిక




## మూడేళ్లలో మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తి.. ఇద్దరు భార్యల ఫిర్యాదుతో అరెస్ట్




## సినీనటి మాధవీలతపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు




# కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర.. తొలిసారి తిరువనంతపురంలో..!




కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర సృష్టించింది. నాలుగు దశాబ్దాల వామపక్షాల కంచుకోటను బద్దలు కొట్టింది. తొలిసారి తిరువనంతపురం మేయర్ స్థానాన్ని కాషాయ పార్టీ కైవసం చేసుకుంది. బీజేపీ నేత వీవీ.రాజేష్ మేయర్‌గా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన పార్టీ కౌన్సిలర్లు వీవీ.రాజేష్‌ను మేయర్‌గా ఎంచుకున్నారు. దీంతో కేరళ అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీకి బూస్ట్ వచ్చినట్లైంది.

వీవీ.రాజేష్‌కు 50 మంది బీజేపీ కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు తెలిపారు. దీంతో రాజేష్ మేయర్‌గా ఎన్నికై కొత్త చరిత్ర సృష్టించారు. ఇక యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరినాథన్‌కు 17 ఓట్లు, ఎల్‌డీఎఫ్ మేయర్ అభ్యర్థి ఆర్‌పీ శివాజీకి 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో వామపక్షాల కంచుకోటను బీజేపీ బద్దలు కొట్టింది.

వీవీ.రాజేష్ (50) ప్రస్తుతం తిరువనంతపురం కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా రెండోసారి పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొడుంగనూర్ వార్డు నుంచి 515 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పరిపాలన విభాగంలో ప్రభుత్వం భారీ మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న 11 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ, వారికి కొత్త పోస్టింగ్‌లు కల్పిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈ ఉత్తర్వుల ప్రకారం, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ బాధ్యతలను డి. పావనికి అప్పగించగా, అనంతపురం డిప్యూటీ కమిషనర్ పోస్టులో ఎం. అంజయ్య నియమితులయ్యారు. అలాగే, నరసాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా ఆర్. వెంకట్రామిరెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా యు. శారదాదేవిని ప్రభుత్వం నియమించింది. కృష్ణా జిల్లా పెడన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు చేపట్టనున్నారు.

మరికొన్ని కీలక మార్పులను పరిశీలిస్తే, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్, రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా లక్ష్మీనారాయణ, గ్రేటర్ విశాఖ జోనల్ కమిషనర్‌గా వి. ఇపి నాయుడులను కేటాయించారు. ప్రకాశం జిల్లా చీరాల మున్సిపల్ కమిషనర్‌గా డానియల్ జోషప్ నియమితులయ్యారు.

## టాలీవుడ్‌లో ఎన్నికల లొల్లి..

### నిర్మాత ప్రసన్న కుమార్ కీలక వ్యాఖ్యలు




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఎన్నికల వేడి రాజుకుంది. బడా నిర్మాతలు వర్సెస్ చిన్న నిర్మాతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చిన్న నిర్మాతలకు థియేటర్లు కేటాయించడం, బెనిఫిట్ షోలు ఇవ్వడం వంటి సమస్యలపై చిన్న నిర్మాతలు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ..ఇండస్ట్రీ మొత్తం ఒక్కరి చేతుల్లో ఉందని అన్నారు. చిన్న నిర్మాతలకు థియేటర్లు ఇవ్వడం లేదన.. బెనిఫిట్ షోలు కూడా చిన్న సినిమాలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసివస్తోందని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఈ పరిస్థితి ఉండేది కాదని గుర్తుచేశారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రధాని వచ్చినా అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.. రాజకీయాలు పక్కన బెట్టి ప్రధానితో పాటు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి కలుస్తున్నారు.

# యాసంగి రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్






- యాసంగి రైతులకు సంక్రాంతి కానుక
- ఎకరానికి రూ.12,000 పెట్టుబడి సాయం
- వానాకాలంలో రికార్డు స్థాయిలో పంపిణీ
- యాసంగి రైతుభరోసాకు రూ.18,000 కోట్ల బడ్జెట్
- టెక్నాలజీతో లబ్ధిదారుల ఎంపిక
- సాగు చేస్తున్న రైతులకే సాయం
- బంజరు భూములకు రైతుభరోసా నిలిపివేత
- చిన్న రైతులకు ఆర్థిక భరోసా

తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం తీపి కబురు అందించేందుకు సిద్ధమవుతోంది. యాసంగి సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో.. పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతు భరోసా నిధులను సంక్రాంతి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది. ఈ మేరకు వ్యవసాయ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. రాష్ట్రంలో ఏటా రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ. 12,000 పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత వానాకాలం సీజన్‌లో కేవలం తొమ్మిది రోజుల్లోనే సుమారు రూ. 9,000 కోట్లను దాదాపు 69 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఇప్పుడు యాసంగి సీజన్ కోసం కూడా అదే తరహాలో నిధుల పంపిణీ జరగనుంది.

మిగతాది 2 లో

# పాకిస్తాన్‌లో భయం భయం సరిహద్దులకు యాంటీ డ్రోన్ సిస్టమ్స్..




పాకిస్తాన్‌ను "ఆపరేషన్ సిందూర్ " దాడులు భయపెడుతూనే ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ తీవ్రస్థాయిలో దాయాదిపై విరుచుకుపడింది. ఆనాటి దాడులు ఇప్పటికీ కూడా పాకిస్తాన్ భయపడేలా చేస్తున్నాయి. తాజాగా, ఆపరేషన్ సిందూర్ 2.0 దాడులు జరుగుతాయనే భయంతో పాకిస్తాన్ భారత సరిహద్దుల్లో నియంత్రణ రేఖ(LOC) వెంబడి ఆయుధాలను మోహరిస్తోంది. ఎల్ఓసీ, పాక్ ఆక్రమితక కాశ్మీర్(పీఓకే) ప్రాంతాల్లో కౌంటర్ డ్రోన్ మోహరింపుల్ని గణనీయంగా పెంచింది. కౌంటర్ అన్ మ్యాన్డ్ ఎరియల్ సిస్టమ్స్ ను సరిహద్దుల్లోని రావాల్కోట్, కోట్లి, భీంబర్ సెక్టార్‌లలో మోహరించింది. ఎల్ఓసీ వెంబడి 30కి పైగా ప్రత్యేక యాంటీ డ్రోన్ యూనిట్లను మోహరించింది.

ఈ మోహరింపులు ముర్రీలోని ప్రధాన కార్యాలయం ఉన్న 12వ ఇన్‌ఫెంట్రీ డివిజన్‌తో పాటు, కోట-భింబర్ వెంట బ్రిగేడ్లను నియంత్రించే 23వ ఇన్‌ఫెంట్రీ డివిజన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఎల్ఓసీనికి దగ్గరగా వైమానిక నిఘా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌ను బలోపేతం చేయడానికి ఈ చర్యల్ని పాకిస్తాన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సెక్టార్ల వారీగా చూస్తే, రావల్‌కోట్‌లోని యాంటీ డ్రోన్ అసెట్స్‌ను ప్రధానంగా 2వ ఆజాద్ కాశ్మీర్ బ్రిగేడ్ నిర్వహిస్తుంది. ఇది భారత్‌లోని పూంచ్ సెక్టార్ కు ఎదురుగా ఉంటుంది. కోట్లీలో మోహరించి భారత్ లోని రాజౌరి, పూంచ్, నౌషేరా, సుందర్‌బానీ సెక్టార్లకు ఎదురుగా ఉంటుంది.

# దూకుడు పెంచిన కేసీఆర్..

## ఫామ్‌హౌస్ లో కీలక సమావేశం




తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. వరుస సమావేశాలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఉమ్మడి మహబూబ్?నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, బహిరంగ సభల తేదీలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీస్ జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావునూ విచారించే యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 27-12-2025

## హరీశ్‌రావు, కేటీఆర్ లను బిగ్‌బాస్‌లోకి తీసుకోండి హీరో నాగార్జునకు కాంగ్రెస్ నేత వినూత్న లేఖ

తెలంగాణ లో పొలిటికల్ సెటైర్లు పీక్స్‌కు చేరాయి. తాజాగా, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ రాసిన లేఖ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. రాబోయే బిగ్ బాస్ తెలుగు సీజన్-10 లో హరీశ్ రావు, కేటీఆర్ కు అవకాశం కల్పించాలని హీరో నాగార్జునకు సాయికుమార్ లేఖ రాశారు.

అయితే, ఆ లేఖలో హరీశ్ రావు, కేటీఆర్‌లు రాజకీయాల్లో మంచి నటులుగా పేరు ప్రఖ్యాతి సంపాదించారని పేర్కొన్నారు. ప్రజలకు అబద్ధాలు చెప్పడంలో గిన్నిస్ రికార్డులు బద్దలు కొట్టారని వ్యంగ్యంగా కామెంట్ చేశారు. నటనకే నాట్యం నేర్పిన వారు.. నవరసాలు పండించడంలో వారికి వారే సాటి అంటూ సెటైర్లు వేశారు. ఆస్కార్‌ను సైతం ఆశ్చర్యపరిచే నటన వారిదంటూ ఓ రేంజ్‌లో ర్యాగింగ్ చేశారు. తెలంగాణ ప్రజలకు మోసం చేసిన పాపం వారి సొంతమని.. ఇలాంటి చక్కని నటీనటులకు బిగ్ బాస్ సీజన్-10లో అవకాశం కల్పిస్తే అందరికీ మంచి ఎంటర్‌టైన్‌మెంట్ దొరకుతుందంటూ సాయి కుమార్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ లేఖ అటు బుల్లితెర ఇండస్ట్రీలోనూ.. ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లోనూ హల్‌చల్ చేస్తోంది.

## హైదరాబాద్ ప్రజలకు పాదాభివందనం : కేటీఆర్

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను వరుసగా రెండుసార్లు గెలిపించిన హైదరాబాద్ ప్రజలకు పాదాభివందనం చేసినా తక్కువేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతలు, పేల్చివేతలు, ఎగవేతలు తప్ప మరేమీ చేయడం లేదని విమర్శించారు. మేడిగడ్డను కూల్చివేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు చెక్‌డ్యామ్‌లను కూడా పేల్చివేస్తున్నారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే బూతులు తిడుతున్నారని, తిట్ల భాష తమకూ వచ్చినా తాము అలా చేయమని అన్నారు.

పెంచుతామన్న పింఛన్లు ఎప్పటి నుంచి ఇస్తారో ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ రేవంత్‌రెడ్డి ఎగవేశారని, పేమెంట్ కోటాలో సీఎం అయ్యారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ గగ్గోలు పెడుతున్నారని, ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్‌రెడ్డి తట్టుకోలేడని కేటీఆర్ వెల్లడించారు.

## 'ఇండిగో' బాధిత ప్రయాణికులకు బిగ్ రిలీఫ్ రూ.10 వేల వోచర్ల పంపిణీ ప్రారంభం

ఇటీవల విమాన సేవల సంక్షోభం కారణంగా నష్టపోయిన ప్రయాణికులకు రూ.10 వేల వోచర్ల పంపిణీని ఇవాళ ఇండిగో సంస్థ ప్రారంభించింది. ఫ్లైట్ బయలుదేరడానికి ముందు 24 గంటల్లోగా సర్వీసు రద్దైన వారికి డీజీసీఏ మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రయాణికుడికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పరిహారం అందజేస్తున్నారు. అదే విధంగా టికెట్ డబ్బులను ఇప్పటికే 'ఇండిగో' రీఫండ్ చేస్తోంది. ప్రస్తుతం తమ దగ్గర ఉన్న కాంటాక్ట్ వివరాల ఆధారంగా నేరుగా వోచర్ల పంపిణీ జరుగుతోంది. అందరికీ త్వరలోనే వోచర్లు అందుతాయని ఇండిగో యాజమాన్యం ప్రకటించింది. ఇక ట్రావెల్ ఏజెంట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బుక్ చేసిన వారికి కూడా ఇండిగో వారితో సంప్రదించి వివరాలు సేకరించి వోచర్లు అందించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. వోచర్లు అందని వారు జనవరి 1 నుంచి ప్రత్యేక వెబ్‌పేజీని అందుబాటులోకి తీసుకొస్తామని, అర్హత ఉన్నట్లు భావించే వారు తమ ప్రయాణ వివరాలు సమర్పించి వోచర్లు పొందాలని పేర్కొంది.

## వివాహితకు లైంగిక వేధింపులు.. ఆ కాంగ్రెస్ నేతకు పబ్లిక్‌గా దేహశుద్ధి

వివాహితపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఓ కాంగ్రెస్ నేతకు పబ్లిక్‌గా దేహశుద్ధి చేసిన ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జిల్లాలోని ఓ కాంగ్రెస్ సీనియర్ నేతకు ప్రధాన అనుచరుడిగా పేరుగాంచిన దేవేందర్ రెడ్డి అనే వ్యక్తి, గత నెల రోజులుగా ఓ వివాహిత మహిళను లైంగికంగా వేధిస్తున్నాడు. బాన్సువాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సదరు మహిళ వేధింపులు భరించలేక, విషయాన్ని తన భర్తకు చెప్పింది.

దీంతో భర్త జాగ్రత్తగా ప్లాన్ చేసి గురువారం ఆసుపత్రిలో భార్యను వేధిస్తుండగా దేవేందర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాడు. అనంతరం తీవ్ర ఆగ్రహంతో ఉన్న బాధితురాలి భర్త, తన సన్నిహితులతో కలిసి దేవేందర్ రెడ్డిని ఆసుపత్రి నుంచి బయటికి తీసుకొచ్చి నడిరోడ్డుపై చెప్పులతో కొట్టారు. ప్రజలందరూ చూస్తుండగా అతడిని దేహశుద్ధి చేస్తూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించాడు. ఈ ఘటన బాన్సువాడ పట్టణంలో పెద్ద సంచలనం రేపింది. కొంతమంతి రాజకీయ నాయకుల అండదండలతో మహిళలపై అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు దేవేందర్ రెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు లైంగిక వేధింపుల కేసును నమోదు చేశారు.

## టాలీవుడ్‌లో ఎన్నికల లొల్లి.. నిర్మాత ప్రసన్న కుమార్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కొందరు వక్రీకరిస్తున్నారని ఆరోపించారు. అలాగే, తమ సమస్యలు పరిష్కరిస్తే ఎన్నికల నుంచి విత్‌డ్రా చేసుకుంటామని ప్రసన్న కుమార్ సవాల్ విసిరారు. పెద్ద నిర్మాతలు లేబర్ కమిషనర్ వద్దకు వెళ్లడం దారుణమని, చిన్న నిర్మాతలు సొంత డబ్బుతో నామినేషన్లు వేశామని తెలిపారు. కసారి అవకాశం ఇచ్చినా ఏం చేయలేదని.. చివరకు మెడిక్లెయిమ్ చేయిస్తామని చెప్పి అది కూడా చేయలేదని ఫైర్ అయ్యారు. కాగా, చిన్న నిర్మాతలు ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ఇండస్ట్రీలో సమాన అవకాశాలు కోసం పోరాడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ఎన్నికల్లో చిన్న నిర్మాతలు గెలిస్తే థియేటర్ల కేటాయింపు, బెనిఫిట్ షోలు వంటి విషయాల్లో మార్పు రావచ్చని భావిస్తున్నారు. ఈ తాజా పరిణామాలు ఇండస్ట్రీలో ఆధిపత్య పోరు ఎలాంటి మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసివస్తోందని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఈ పరిస్థితి ఉండేది కాదని గుర్తుచేశారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రధాని వచ్చినా అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.. రాజకీయాలు పక్కన బెట్టి ప్రధానితో పాటు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి కలుస్తున్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి.. మిగతా సమయంలో అందరికీ రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమై ఉండాలని అన్నారు. విధానపరమైన అభ్యంతరాలు ఉంటే ప్రొటెస్ట్ చేయొచ్చని కిషన్ రెడ్డి సూచించారు. అంతకుముందు బీజేపీ స్టేట్ ఆఫీసులో వాజ్‌పేయి శత జయంతి ముగింపు ఉత్సవాల్లో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాజ్‌పేయి జీవితం దేశ యువతకు ఆదర్శమన్నారు. గతంలో ఏ ప్రధాని సాహసించని విధంగా నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అమెరికా వంటి అగ్ర దేశాలు బెదిరింపులకు పాల్పడినా లెక్కచేయకుండా.. భారత్ సత్తాను ప్రపంచానికి చాటారన్నారు. దేశ రక్షణ, గౌరవం విషయంలో ఆయన ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు.

## దూకుడు పెంచిన కేసీఆర్.. ఫామ్ హౌస్ లో కీలక సమావేశం

తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. వరుస సమావేశాలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. శుక్రవారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఉమ్మడి మహబూబ్?నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, బహిరంగ సభల తేదీలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉంటే.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీస్ జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావునూ విచారించే యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తునకు కంక్లూజన్ ఇవ్వాలంటే వీరిద్దరినీ విచారించాల్సిన అవసరముందని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే త్వరలో వీరిద్దరికీ సమన్లు జారీ చేసి విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాల అనంతరం సమన్లు జారీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రాజకీయంగా కేసీఆర్ వేగం పెంచడం హాట్ టాపిక్‌గా మారింది.

## పాకిస్తాన్‌లో భయం భయం సరిహద్దులకు యాంటీ డ్రోన్ సిస్టమ్స్..

పాకిస్తాన్‌ను " ఆపరేషన్ సిందూర్ " దాడులు భయపెడుతూనే ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ తీవ్రస్థాయిలో దాయాదిపై విరుచుకుపడింది. ఆనాటి దాడులు ఇప్పటికీ కూడా పాకిస్తాన్ భయపడేలా చేస్తున్నాయి. తాజాగా, ఆపరేషన్ సిందూర్ 2.0 దాడులు జరుగుతాయనే భయంతో పాకిస్తాన్ భారత సరిహద్దుల్లో నియంత్రణ రేఖ(LOC) వెంబడి ఆయుధాలను మోహరిస్తోంది. ఎల్ఓసీ, పాక్ ఆక్రమితక కాశ్మీర్(పీఓకే) ప్రాంతాల్లో కౌంటర్ డ్రోన్ మోహరింపుల్ని గణనీయంగా పెంచింది. కౌంటర్ అన్ మ్యాన్డ్ ఎరియల్ సిస్టమ్స్ ను సరిహద్దుల్లోని రావాల్కోట్, కోట్లి, భీంబర్ సెక్టార్‌లలో మోహరించింది. ఎల్ఓసీ వెంబడి 30కి పైగా ప్రత్యేక యాంటీ డ్రోన్ యూనిట్లను మోహరించింది.

ఈ మోహరింపులు ముర్రీలోని ప్రధాన కార్యాలయం ఉన్న 12వ ఇన్‌ఫెంట్రీ డివిజన్‌తో పాటు, కోట-భింబర్ వెంట బ్రిగేడ్లను నియంత్రించే 23వ ఇన్‌ఫెంట్రీ డివిజన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఎల్ఓసీనికి దగ్గరగా వైమానిక నిఘా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌ను బలోపేతం చేయడానికి ఈ చర్యల్ని పాకిస్తాన్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సెక్టార్ల వారీగా చూస్తే, రావల్‌కోట్‌లోని యాంటీ డ్రోన్ అసెట్స్‌ను ప్రధానంగా 2వ ఆజాద్ కాశ్మీర్ బ్రిగేడ్ నిర్వహిస్తుంది. ఇది భారత్‌లోని పూంచ్ సెక్టార్ కు ఎదురుగా ఉంటుంది. కోట్లీలో మోహరించి భారత్ లోని రాజౌరి, పూంచ్, నౌషేరా, సుందర్‌బానీ సెక్టార్లకు ఎదురుగా ఉంటుంది.

ఈ "సాఫ్ట్-కిల్" చర్యలతో పాటు, తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లను ఎదుర్కొనేందుకు పాకిస్తాన్ సంప్రదాయ గగనతల రక్షణ ఆయుధాలను కూడా మోహరించింది. వీటిలో రాడార్ గైడెడ్ వ్యవస్థల సపోర్ట్ కలిగిన ఓర్లికాన్ GDF 35 మిమీ ట్విన్-బారెల్ యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ గన్స్, అలాగే నెమ్మదిగా, తక్కువ ఎత్తులో ఎగిరే లక్ష్యాలను ఛేదించగల అంజా Mk-II, Mk-III మాన్-పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గగనతలం ఎంత వీక్‌గా ఉందనే విషయాన్ని ఆ దేశం గుర్తించింది. దీంతో ఈ లోపాలను పూడ్చేందుకు కొత్త డ్రోన్లు, వైమానిక రక్షణ వ్యవస్థల్ని సేకరించేందుకు పాకిస్తాన్ టర్కీ, చైనాలతో చర్చలు జరుపుతోందని సమాచారం.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీ

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక పరిపాలన విభాగంలో ప్రభుత్వం భారీ మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పురపాలక సంఘాల్లో పనిచేస్తున్న 11 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ, వారికి కొత్త పోస్టింగ్‌లు కల్పిస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈ ఉత్తర్వుల ప్రకారం, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ బాధ్యతలను డి. పావనికి అప్పగించగా, అనంతపురం డిప్యూటీ కమిషనర్ పోస్టులో ఎం. అంజయ్య నియమితులయ్యారు. అలాగే, నరసాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా ఆర్. వెంకట్రామిరెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా యు. శారదాదేవిని ప్రభుత్వం నియమించింది. కృష్ణా జిల్లా పెడన మున్సిపల్ కమిషనర్‌గా డి. కొండయ్య బాధ్యతలు చేపట్టనున్నారు.

మరికొన్ని కీలక మార్పులను పరిశీలిస్తే, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సహాయ కమిషనర్‌గా ఎం. మంజునాథ్ గౌడ్, రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా లక్ష్మీనారాయణ, గ్రేటర్ విశాఖ జోనల్ కమిషనర్‌గా వి. ఇపి నాయుడులను కేటాయించారు. ప్రకాశం జిల్లా చీరాల మున్సిపల్ కమిషనర్‌గా డానియల్ జోషప్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు అక్కడ బాధ్యతలు నిర్వహించిన అబ్దుల్ రషీద్‌ను బదిలీ చేస్తూ, ఆయనను తక్షణమే ఎంఏయూడి కమిషనరేట్‌లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్‌గా జి. వెంకట రామిరెడ్డి బాధ్యతలు స్వీకరించనుండగా, ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్న ఎస్. బేబిని ఆమె మాతృశాఖ అయిన రెవెన్యూ విభాగానికి ప్రభుత్వం వెనక్కి పంపింది. కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా పి. శ్రీధర్ నియామకం కాగా, ప్రస్తుత కమిషనర్ పి. కృష్ణమోహన్ రెడ్డిని సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. రాష్ట్రంలో మున్సిపల్ యంత్రాంగాన్ని బలోపేతం చేసే క్రమంలో ఈ బదిలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## యాసంగి రైతుభరోసా పంపిణీపై కీలక అప్‌డేట్

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకం కోసం ప్రభుత్వం రూ. 18,000 కోట్లను కేటాయించింది. జనవరి రెండో వారం నాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి.. పండుగ లోపు నిధులు విడుదల చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఈసారి రైతు భరోసా అమలులో ప్రభుత్వం కీలక మార్పులు చేస్తోంది. గతంలో సాగు చేయని భూములకు కూడా నిధులు వెళ్తున్నాయనే విమర్శలు ఉండటంతో.. ఈసారి టెక్నాలజీని జోడించింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూములను ఉపగ్రహ చిత్రాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏ భూమిలో పంట సాగు చేస్తున్నారు.. ఏ భూమి ఖాళీగా ఉంది అనే వివరాలను డిజిటల్ మ్యాపింగ్ ద్వారా సేకరిస్తున్నారు.

కేవలం పంటలు సాగు చేసే రైతులకే ఈ పథకం వర్తించేలా నిబంధనలు కఠినతరం చేస్తున్నారు. సాగులో లేని రియల్ ఎస్టేట్ వెంచర్లు, గుట్టలు, ఇతర బంజరు భూములకు ఈ సాయాన్ని నిలిపివేసే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా.. నిజమైన రైతులకు లబ్ధి చేకూరుతుంది. ఈ నెల 29 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఈ నిబంధనలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉంది.

వ్యవసాయంపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలకు ఈ పథకం ఒక ఆశాదీపంలా మారింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొనే పెట్టుబడి ఇబ్బందులను ఇది దూరం చేస్తోంది. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చుల కోసం రైతులు గతంలో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేవారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే సాయం వల్ల ఆ అవసరం తప్పింది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతోంది. రైతులు తమ సెల్‌ఫోన్‌కు వచ్చే సమాచారం ద్వారా నేరుగా బ్యాంకులకు వెళ్లి నగదు పొందుతున్నారు.

జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా వరి, ఇతర పంటల సాగు ముమ్మరంగా ఉంటుంది. ఈ సమయంలో నగదు అందుబాటులోకి రావడం వల్ల రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఇది అంతిమంగా పంట దిగుబడి పెరగడానికి దోహదపడుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోటిన్నర ఎకరాల సాగు భూమికి మేలు జరగనుంది.

## కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర.. తొలిసారి తిరువనంతపురంలో..!

కేరళలో బీజేపీ సరికొత్త చరిత్ర సృష్టించింది. నాలుగు దశాబ్దాల వామపక్షాల కంచుకోటను బద్దలు కొట్టింది. తొలిసారి తిరువనంతపురం మేయర్ స్థానాన్ని కాషాయ పార్టీ కైవసం చేసుకుంది. బీజేపీ నేత వీవీ.రాజేష్ మేయర్‌గా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన పార్టీ కౌన్సిలర్లు వీవీ.రాజేష్‌ను మేయర్‌గా ఎంచుకున్నారు. దీంతో కేరళ అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీకి బూస్ట్ వచ్చినట్లైంది.

వీవీ.రాజేష్‌కు 50 మంది బీజేపీ కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర సభ్యుడు మద్దతు తెలిపారు. దీంతో రాజేష్ మేయర్‌గా ఎన్నికై కొత్త చరిత్ర సృష్టించారు. ఇక యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ శబరినాథన్‌కు 17 ఓట్లు, ఎల్‌డీఎఫ్ మేయర్ అభ్యర్థి ఆర్‌పీ శివాజీకి 29 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో వామపక్షాల కంచుకోటను బీజేపీ బద్ధలు కొట్టింది.

వీవీ.రాజేష్ (50) ప్రస్తుతం తిరువనంతపురం కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా రెండోసారి పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొడుంగనూర్ వార్డు నుంచి 515 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. వృత్తిరీత్యా న్యాయవాది. బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. గతంలో తిరువనంతపురం జిల్లా అధ్యక్షుడిగా.. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో వట్టియూర్కావు నియోజకవర్గం నుంచి పోటీ చేసి 39,596 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. సీపీఐ(ఎం) అభ్యర్థి వీకే ప్రశాంత్‌పై ఓడిపోయారు. 1996 నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. పార్టీ నిర్మాణం, ప్రజా జీవితంలో దాదాపు మూడు దశాబ్దాల అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఈ నేపథ్యమే మేయర్‌గా ఎన్నిక కావడానికి దారి తీశాయి.

## ఆంధ్రాకు వ్యతిరేకంగా సీఎం ఎప్పుడూ మాట్లాడలేదు: కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ హెచ్చరిక

తెలంగాణ ప్రజలు చెప్పులతో కొట్టినప్పటికి సిగ్గులేకుండా కేటీఆర్ ఇంకా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో ఇవాళ (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. నీకు, మీ అయ్యకు సిగ్గు శరం ఉంటే తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలి.. అని నిలదీశారు. మా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న పనులు చూసి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. మా ముఖ్యమంత్రి ఆంధ్రాకు వ్యతిరేకంగా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. నువ్వు గుంటూరు చదువుకొని, అమెరికా లో ఉద్యోగం చేసిన నీకు తెలంగాణ గురించి తెలియదని మాత్రమే మాట్లాడారని వివరించారు. భీమవరంలో పోటీ చేస్తానని గతంలో నువ్వే మాట్లాడావు.. మరిచిపోయావు అంటూ గుర్తుకు చేశారు.

మీ అయ్యకు దుబాయ్ శేఖర్ అనే పేరు ఎందుకు వచ్చింది? అని, గూగుల్ సెర్చ్ చేస్తే దుబాయ్ శేఖర్ కేసీఆర్ అని వస్తోందని విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ ప్రజలు నిన్ను, నీ అయ్య చెప్పులు అరిగేలా ఇప్పటికే కొట్టారు.. జూబ్లీహిల్స్ , సర్పంచ్ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన నువ్వు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అన్ ఫిట్ అని మీ కార్యకర్తలే అంటున్నారు.. నీ చెల్లెలే నిన్ను దెయ్యం అని అంటోంది.. సొంత చెల్లె ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేదు నీకు' అని తీవ్ర విమర్శలు చేశారు. నీ వ్యవహారం ఇలాగే ఉంటే భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు చెప్పులు అరిగేలా కొట్టి నీ మెడలో వేసి ఊరేగిస్తారు జాగ్రత్త అని హెచ్చరించారు. బిడ్డా కేటీఆర్.. ఖబర్దార్.. మా ముఖ్యమంత్రి పైన ఇంకో సారి మాట్లాడితే సిరిసిల్లలో చెప్పుల దండ వేసి ఊరేగిస్తారు.. అని హెచ్చరించారు.

## మూడేళ్లలో మూడు పెళ్లిళ్లు చేసుకున్న వ్యక్తి.. ఇద్దరు భార్యల ఫిర్యాదుతో అరెస్ట్



ఒక వ్యక్తి మూడేళ్లలో మూడు పెళ్లిళ్లు చేసుకున్నాడు. వరకట్న వేధింపులు, గృహహింసపై మొదటి, రెండో భార్యలు అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. అయితే మూడో భార్యతో కలిసి ఉంటున్న అతడు మొదటి, రెండో భార్యలపై పలు ఆరోపణలు చేశాడు. బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పింటు బర్న్వాల్ అనే వ్యక్తి మూడేళ్లలో ముగ్గురు మహిళలను పెళ్లి చేసుకున్నాడు. 2022 డిసెంబర్ 2న ఖుష్బూ కుమారితో తొలి వివాహం జరిగింది. వరకట్నం కోసం వేధింపులు, గృహహింస ఆరోపణలతో పెళ్లైన కొన్ని రోజులకే ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది.


కాగా, 2024 ఏప్రిల్ 18న గుడియా కుమారిని పింటూ రెండో పెళ్లి చేసుకున్నాడు. ఒక సంతానం తర్వాత అతడు తనను మోసగించి వదిలేసినట్లు ఆమె ఆరోపించింది. గ్రామస్తుల ద్వారా పింటూ తొలి పెళ్లి గురించి తెలిసినట్లు గుడియా తెలిపింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అరెస్ట్ అయిన అతడు ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడని పేర్కొంది.

మరోవైపు పింటూ ఈ ఏడాది మరో మహిళను మూడో పెళ్లి చేసుకున్నాడు. ఆమె ద్వారా ఒక సంతానం కలిగింది. అయితే మొదటి, రెండో భార్యలకు విడాకులు ఇవ్వకుండానే అతడు మూడో పెళ్లి చేసుకున్న విషయం వారికి తెలిసింది. ఈ నేపథ్యంలో ఖుష్బూ, గుడియా కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరకట్నం కోసం వేధించడంతోపాటు తమను శారీరకంగా హింసించాడని ఆరోపించారు.

కాగా, మొదటి, రెండో భార్యల ఆరోపణలను పింటూ ఖండించాడు. తన కుటుంబ పరిస్థితి వల్లనే మూడు పెళ్లిళ్లు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. మొదటి భార్య ఖుష్బూ పదేళ్లు పెద్దదని, తనతో పాటు తన తల్లిని కత్తితో పొడిచి చంపేందుకు ప్రయత్నించిందని ఆరోపించాడు. 'నా తల్లికి 60 సంవత్సరాలు. వారిద్దరూ రెండు రోజులైనా ఆహారం వండలేదు. బదులుగా నా తల్లి, నేను వారికి వండిపెట్టాము' అని వాపోయాడు. తన మూడో భార్య ఎలాంటి ఇబ్బంది పెట్టడం లేదని తమను బాగా చూసుకుంటున్నదని తెలిపాడు.

అయితే మొదటి భార్య ఖుష్బూ కుమారి, రెండో భార్య గుడియా కుమారి ఫిర్యాదులపై పోలీసులు స్పందించారు. పింటూను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. రిమాండ్ విధించడంతో అతడ్ని జైలుకు తరలించారు.

## సినీనటి మాధవీలతపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



టాలీవుడ్ నటి మాధవీలత జేసీ ప్రభాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈసారి కూడా తాడిపత్రిలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. గతంలో హీరోయిన్ మాధవీలత తమపై అభాండాలు వేసిందని చెప్పారు. ఈసారి ఆమెతో కాంప్రమైజ్ అయ్యామని ఇద్దరం స్వారీ చెప్పుకున్నామని అన్నారు. ఈ సారి మాధవీలతనే చీఫ్ గెస్ట్ గా పిలిచామని చెప్పారు. ఆమెకు తాను తప్పైందని స్వారీ చెప్పానని ఆమె కూడా చెప్పడంతో కాంప్రమైజ్ అయ్యామని అన్నారు.

న్యూ ఇయర్ వేడుకలను ఒక్కో రోజు ఒక్కో విధంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇదిలా ఉంటే గతేడాది డిసెంబర్ 31న తాడిపత్రి పార్కులో నిర్వహించిన న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. మహిళల కోసం జేసీ ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించగా ఆ వేడుకలకు వెళ్లొద్దు అంటూ మాధవీలత సోషల్ మీడియాలో వీడియోలు పెట్టారు. దీంతో ఆమెపై జేసీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరూ నువ్వా నేనా అనే రేంజ్ లో గొడవ పడ్డారు. ఇక ఇప్పుడు న్యూఇయర్ సమీపిస్తుండగా జేసీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
www.edikadanijam.com

# యాదగిరిగుట్టలో భక్తుల సందడి



ఇది కద నిజం, యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్టలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. నేడు సెలవు దినం కావడంతో ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి విచ్చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

ఉచిత దర్శనానికి సుమారు మూడు గంటల పాటు, ప్రత్యేక దర్శనానికి దాదాపు గంటన్నర సమయం పడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు ఆర్జిత సేవలు, నిత్య పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు. నిత్య కల్యాణ మండపం, లడ్డు ప్రసాద కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి ప్రాంతం, వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద భక్తుల సందడి నెలకొంది. పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసి, క్యూలైన్‌లను సక్రమంగా నిర్వహిస్తున్నారు.



# రాంబాగ్ మైదానంలో ఘనంగా ప్రారంభమైన కుస్తీ పోటీలు



ఇది కద నిజం, అత్తాపూర్: అత్తాపూర్ రాంబాగ్ మైదానంలో 7వ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాష్ట్ర స్థాయి కుస్తీ (మల్లయుద్ధం) పోటీలు రెండో రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలో అధ్యక్షులు నారగూడెం మల్లారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా అత్తాపూర్ సి.ఐ. నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుండి సుమారు 350 మంది మల్ల యోధులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. సర్దార్ పటేల్ స్మారకార్థం ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది కూడా క్రీడాకారుల కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. పోటీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే వేదికగా నిలుస్తున్నాయి. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, భారతీయ సంప్రదాయ క్రీడ అయిన కుస్తీని భవిష్యత్తు తరాలకు అందించడం ఈ పోటీల ముఖ్య లక్ష్యం అని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కుస్తీ పోటీల నిర్వాహకుడు గొరిగే రాజు పహిల్వాన్, డి. సత్యనారాయణ, ఎస్.బీ. హరినాథ్, యం. బాలు, శ్రీకాంత్, పవన్ భారతి, శివ, సాబాధ విజయ్ కుమార్, విజయ్ రావుత్, కే. సోల్కర్ రెడ్డి, శ్రీధర్, శివరాజ్ గౌడ్, పాండు, చంద్రకాంత్, కిషన్ గౌడ్, కైల రవీందర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం – రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తమ కుటుంబానికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంలో నిలబడి నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు.

# యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం వేద ఆశీర్వచనం మండపంలో వేద పండితులచే వేదమంత్రాలతో ఆశీర్వచనం పొందారు. చివరగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గణేష్ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## పచ్చదనం పరిశుభ్రత ప్రతి పౌరుడు పాటించాలి



మహబూబాబాద్, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గుండ్రాతి మడుగు విలేజ్ ఉపసర్పంచ్ టి వెంకటేష్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ సురేందర్ శిబిరమును ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ రెండవ రోజు కార్యక్రమంని ఉద్దేశించి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో విద్యార్థిలే కీలక పాత్ర పోషించాలని వివరించారు. ఈరోజు పచ్చదనం పరిశుభ్రత భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజలు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి రోగాలు రాకుండా అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. నేటి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎండి షాహిద్, కే సారయ్య, నాగిరెడ్డి మరియు గ్రామంలోని పదో వార్డ్ మెంబర్ వినయ్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ చేతి వృత్తుల వారికి వెంటనే ఫించన్ అమలు చేయాలి

- బీసీ జన గణన చేయాలి.
- బీసీ జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి
- బీసీ రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మ్యానిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- సీఎం చంద్రబాబును డిమాండ్ చేసిన జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీ కృష్ణ





ఇది కద నిజం: బీసీ కులాల జన గణన చేయాలని, వారి జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, పెంచిన రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు వారణాసి మురళి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లు చేతి వృత్తుల కులాల వారికి తక్షణమే ఫించన్ ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ రోజు బీసీ నవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లుతో కలిసి ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ లో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ కార్యదర్శి ఎస్. సత్యనారాయణకు, అదే విధంగా టీడీపీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ టి. డి. జనార్ధన్ కు మురళి కృష్ణ వినతిపత్రం అందజేశారు. "దశాబ్దాలుగా అన్ని రంగాలలో బీసీలు వెనకబడి ఉన్నారు .చట్టసభలలో బీసీలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోవడంతో ఎన్నో అవమానాలకు, వివక్షతకు గురై ఆర్థిక వెనుకబాటుతో సామాజికంగా నిరాదరణకు గురవుతున్నారు. అవమానాల పాలవుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 340వ అధికరణ ద్వారా జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు( ప్రాతినిధ్యం ) కల్పించవలసిన అవసరం ఉంది. అలాగే ఎన్టీ రామారావు 1982లోనే మురళీధర్ రావు కమిషన్ ప్రకారం బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పిస్తామని మేనిఫెస్టోలో పెట్టినారు. అది అమలు చేయలేదు.

అందుకే, జనగణనతో పాటు బీసీ కుల గణన జరిపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు ( ప్రాతినిధ్యం) కల్పించాలి. తరువాతే పంచాయితీ, లోకల్ బాడీలఎన్నికలు నిర్వహించాలి. కేంద్రంలో, రాష్ట్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ భద్రత కోసం జాతీయస్థాయిలో బీసీ భద్రత చట్టం తేవాలి. బీసీ విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి. అన్ని హాస్టలల్లో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే అన్ని కార్పొరేషన్లలో బీసీలకు 50% ప్రాతినిధ్యం ఉండాలి. న్యాయ వ్యవస్థలో కూడా బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి. చేతి వృత్తుల వారికి వెంటనే ఫించన్ అమలు చేయాలి" అని మురళి కృష్ణ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని, లేని పక్షంలో తదుపరి రాష్ట్రంలోని అన్ని పక్షాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ చేపడతామని జై స్వరాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి కృష్ణ, బీసీ నవ చైతన్య వేదిక అధ్యక్షుడు శీలం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అయ్యప్ప దేవాలయం శోభా యాత్రకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు ఆహ్వానం



ఇది కద నిజం,సికింద్రాబాద్: మెట్టుగూడ అయ్యప్ప దేవాలయంలో ప్రతి ఏటా మండల పూజల్లో భాగంగా నిర్వహించే శోభా యాత్రను ఈరోజు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది. ఈ శోభా యాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు పద్మారావు గౌడ్‌ను కలిసి ఘనంగా సత్కరించి శోభా యాత్రకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాసూరి సునీత, యువ నాయకుడు రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మండల పూజలు, శోభా యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ కమిటీ పిలుపునిచ్చింది.



# వంగవీటి రంగాకు కాపు సంక్షేమ సేన ఘన నివాళి



ఇది కద నిజం, కుక్కునూరు: వంగవీటి మోహన రంగాకు కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఆయన 37వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీలకు, కులాలకు అతీతంగా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు మాదాసు సత్యనారాయణ మాట్లాడుతూ.. వంగవీటి రంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన విప్లవ నాయకుడు అని కొనియాడారు. ముఖ్యంగా ఆయన పదవుల కోసం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే, పేదల బాధను తన బాధగా భావించి, అన్యాయానికి తలవంచకుండా నిలబడ్డ గొప్ప వ్యక్తిత్వం ఆయనదని పేర్కొన్నారు. కాపు నాయకుడు మల్లెల చంటి నాయుడు మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయం చేయడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన త్యాగశీలి రంగా అని అన్నారు. అలాగే, అన్యాయానికి ఎదురు నిలుస్తూ వంగవీటి రంగా చేసిన పోరాటలను ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చందా గోపారాజు, కుక్కునూరు మురళి మోహన్, కుక్కునూరు ప్రసాద్, పరాంకుశం వేణు, కాకునూరి వీరభద్రం, కుచర్లపాటి చిన్న నర్సింహారాజు, పయ్యావుల సతీష్, పరిటాల సతీష్, రాంబాబు, ముత్యల సంపత్, పరిటాల ప్రదీప్, మామిడి సాయి, చినేని సాయి, బండి రాంబాబు, గోడేటి తేజ, నగరం ప్రసాద్, పవన్, నిమ్మల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐకి మాత్రమే ఆ చరిత్ర దక్కింది

## : ఏలూరు జాయింట్ సెక్రటరీ బండి వెంకటేశ్వర్లు



ఇది కద నిజం, కుక్కునూరు: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో సుదీర్ఘ కాలం పాటు పని చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ)కు మాత్రమే దక్కిందని ఏలూరు జిల్లా జాయింట్ సెక్రటరీ బండి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం కుక్కునూరు మండల వ్యాప్తంగా ఆ పార్టీ వందేళ్ల శత జయంతి వేడుకలను మండల కమిటీ అధ్యర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తొలుత సీతారామనగరం నుంచి సుమారు 40 కిలోమీటర్ల వరకు బైక్ ర్యాలీని భారీ స్థాయిలో నిర్వహించారు. అనంతరం ఏలూరు జిల్లా జాయింట్ సెక్రటరీ బండి వెంకటేశ్వర్లు కుక్కునూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. అలాగే, నైజాంకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం సీపీఐ నాయకత్వంలో మహత్తర రైతాంగ సాయుధ పోరాటం జరిగిందని బండి గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ తమ పార్టీ ఇదే రీతిలో ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తుందని ఆయన వెల్లడించారు. అనంతరం సీనియర్ నేత ఐతా శంకరయ్య విగ్రహ స్థూపానికి నాయకులు, పార్టీ కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఇక, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ డానే, కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, మైసాక్షి వెంకటాచారి, కురాకుల బాబురావు, వరసా పాపారావు, పల్లెల భిక్షం, సోడే నాగేష్, ఏకు సోమరాజు, మడకం నవీన్, సోడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు ప్రత్యేకంగా రూ.10లక్షలు

## సీఎం రేవంత్ రెడ్డికి జిల్లాలో ఉన్న సర్పంచుల అభినందనలు




డోర్నకల్, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కొత్త సర్పంచ్లకు పిలుపునిచ్చారు. ప్రజాసేవ చేసేందుకు ఇంతకంటే మంచి అవకాశం రాదని చెప్పారు. కొత్త ఏడాదిలో మేజర్ గ్రామ పంచాయతీలకు రూ. 10లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున స్పెషల్ డెవలప్మెంట్ నిధులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాన్నారు. ఎన్నికల సందఠరేగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీరికాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. తన రాజకీయ ప్రయాణంలో ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, “2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది” అని అన్నారు. దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు-పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివ ృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందఠరేగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

గ్రామ పంచాయతీ నిధులు మంజూరు చేస్తున్న సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు సీఎం రేవంత్ రెడ్డికి మరియు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ అభినందనలు తెలిపారు

# మృత్యు పాశాలుగా విద్యుత్ తీగలు

## - అధికారులకు విన్నవించినా ఫలితం లేదు



స్టేషన్ ఘనపూర్, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామానికిచెందిన గట్ల.ఈశ్వర్ అనే రైతు పొలంలో విద్యుత్ తీగలు మ ృత్యు పాశాలుగా వేలాడు తుండటంతో సాగుపనుల నిమిత్తం రైతు ప్రమాదం జరుగుతుందనే భయంతో సదరు రైతుసాయంతో కర్రతో వైర్లను పైకి లేపి కర్రను భూమిలో పాతారు.తాత్కాలికంగా ఎన్నోసార్లు సాగు సమయాలలో భయపడుతూ ఇలా చేయాల్సి వస్తుందని,విద్యుత్ అధికారులకు ఎన్నోసార్లు విన్నపించిన ఫలితం లేదని స్థానిక రైతులు వాపోతున్నారు.జిల్లా విద్యుత్ అధికారులు ఇప్పటికైనా మాపై దయ చూపండి విద్యుత్ తీగల బారినుండి,పొంచిఉన్న ప్రమాదాల ముప్పునుండి మాకు రక్షణ కల్పించండి,అంటూ రైతులు వేడుకొన్నారు.

# నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## రైతుల విద్యుత్ సమస్య పరిష్కారం



సూర్యాపేట, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో, గ్రామంలో లో వోల్టేజీ సమస్య తీరుతుంద,ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆత్మకూర్ (ఎస్), మండలంలోని బోరింగ్ తండా, లో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను వేణారెడ్డి శు క్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, బోరింగ్ తండా సర్పంచ్ బిచ్చు నాయక్, కొత్త తండా సర్పంచ్ వెన్నెల పాండు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంప్ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాగ్య నాయక్, రవి నాయక్, గోవర్ధన్, కోట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి

## ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్ చెరు, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివ ృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివ ృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందఠరేగా పటాన్చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివ ృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్ చెరు, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆంధ్రా కాలనీకి చెందిన శివానంద గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం పటాన్చెరులోని తన కార్యాలయంలో శివానంద కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, వెంకటేష్, శ్రీనివాస్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ ను అందుకున్న పడకంటి విశ్వనాథ్ కార్తికేయ



కూకట్పల్లి, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): బాలానగర్ కు చెందిన పడకంటి శివకుమార్ మనుమడు పడకంటి విశ్వనాథ్ కార్తికేయ ను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ వరించింది. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పడకంటి విశ్వనాథ్ కార్తికేయ ప్రపంచంలోనీ ఏడు ఖండాలలో ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించినందుకు గాను ఈ పురస్కారం దక్కింది. ఈరోజు ఢిల్లీ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది సమక్షములో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదగా పడకంటి విశ్వనాథ్ కార్తికేయ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సందఠరేగా ఫతేనగర్ కు చెందిన టీం 8 సోషల్ ట్రస్ట్ సభ్యులు కాశీనాథ్ .నాగేశ్వరరావు. నాగరాజు. వాసు. సత్యనారాయణ. సంతోష్. సుబ్బయ్య. పుల్లయ్య లు విశ్వనాథ్ కార్తికేయను అభినందించారు.

# వెల్టూర్ గ్రామంలో అభివృద్ధికి ముందు అడుగులు





వనపర్తి, 26 డిసెంబర్ (ఇది కద నిజం ): పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో శుక్రవారం అభివ ృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ అశోక్ (చిట్టిబాబు)పలు కాలనీలో రోడ్లు,డ్రైనేజీలు,వాటర్ ట్యాంకుల పరిశు భ్రతపై చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చిట్టిబాబు(అశోక్ ) మాట్లాడుతూ..గ్రామం పరిశుభ్రంగా ఉంటే గ్రామ ప్రజలందరూ ఆరోగ్యం కరంగా ఉంటారని అన్నారు.గ్రామ అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ అభివ ృద్దే నా లక్ష్యంగా పనిచేస్తానని అని అన్నారు.గ్రామంలో అన్ని వార్డులలో ఎలాంటి సమస్యలున్న తీర్చి దిద్దుతానని అన్నారు.